# ఆనం అంటే అభివృద్ధి కాదు.అవినీతి

- రెండేళ్లకో పార్టీ మారే మీరా మమ్మల్ని విమర్శించేది
- మేకపాటి కుటుంబం అంటే భయం కాదు అభిమానం
- ఇసుక దందాతో ప్రాణాలు కోల్పోయిన వారిని కనీసం పట్టించుకున్నారా
- ఎవరికి సిగ్గులేదో ప్రజలందరికి తెలుసు
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అంటే అభివృద్ధి కాదని, అవినీతి దోపిడి అని, ఇదే నేనంటున్న మాట కాదు ఆయన ఏ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించినా అక్కడి ప్రజలే ఈ మాట చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.

**నెల్లూరు, ఆగస్టు 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరులోని మేకపాటి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 రోజుల క్రితం మర్రిపాడులో పర్యటించిన మంత్రి ఆనం తన సభలో టీడీపీ కార్యకర్త హైలెవల్ కెనాల్ పనులకు సంబంధించి ప్రశ్నిస్తే మర్రిపాడువాసులకు సిగ్గులేదంటూ మాట్లాడడం జరిగిందని, అడిగిన ధానికి సమాధానం చెప్పకుండా ఇలా మా కుటుంబం మీద మాట్లాడి ఏం ఒరగబెట్టినట్లు అవుతుందన్నారు.

మేకపాటి కుటుంబం అంటే మర్రిపాడు ప్రాంతవాసులకు భయం కాదు అభిమానమనీ దాదాపు నాలుగు దశాబ్దాలుగా మా కుటుంబం మర్రిపాడు వాసులను ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. నవోదయ పాఠశాల, డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలతో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన కుటుంబమని, రూ.200 కోట్ల విలువైన ఇంజనీరింగ్ కళాశాలను దానం చేసిన చరిత్ర మాదని అన్నారు.

మా కుటుంబంలో జరిగిన విషాధం అనంతరమే నేను



రాజకీయాల్లోకి వచ్చానన్ని, నాన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి స్పూర్తితోనే ఆత్మకూరు నియోజకవర్గంలో ఏడీఎఫ్ ద్వారా స్వంత నిధులు, సీయస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తూ ప్రజల్లో మేము మంచి పేరు తెచ్చుకున్నామన్నారు.

మర్రిపాడు వాసులకు సిగ్గులేదా అని ప్రశ్నిస్తున్న మంత్రి ఆనం తాను గెలిచిన సాయంత్రమే మర్రిపాడులో ఇసుక కొండను మాయం చేశారని, రెండు రోజుల అనంతరం ఆయన ఇంటి ముందు రెండు కొత్త వాహనాలు కనిపించాయని, నియోజకవర్గంలో ఇసుక మాఫియాను ఏర్పాటు చేశారని, ఏటికి ఒక వైపు ఒకరిని, అవతలి వైపు మరోకరిని పెట్టి దందా కొనసాగిస్తున్నారని అన్నారు.

మీ ధన దాహానికి ఏడు మంది ఇసుక ట్రిప్పర్ ఢీకొని చనిపోతే ఇప్పటి వరకు ఆ కుటుంబాలను ఇప్పటి వరకు ఆ కుటుంబాలను కనీసం పరామర్శించిన పాపాన పోలేదని, చేజర్ల మండలంలో సుమారు 150 ఎకరాల్లో ఉన్న జామాయిల్ ను పోలిసుల సమక్షంలోనే బద్వేల్ కు చెందిన వ్యక్తులతో రాత్రికి రాత్రే తరలించారని, ఆఖరికి చికెన్ వేస్ట్ కూడా అమ్ముకుంటూ ప్రజారోగ్యానికి హానికరం కలిగిస్తున్నారని, దీనిని స్వయంగా తానే మీడియా ద్వారా చూపించడం జరిగిందని, ఇలాంటి పనులు చేస్తున్న మీకు సిగ్గుండాలన్నారు.

2009లో ఆత్మకూరు నియోజకవర్గంలో గెలిచిన మీరు అప్పట్లో ఒక్క పంచాయతీలోనైనా ప్రచారం చేశార, బూత్ ఏజెంట్ ను పెట్టారా, అసలు మర్రిపాడులో తిరిగారా అనేది ఒక్కసారి గుర్తు చేసుకోవాలని, మర్రిపాడు వాసులు ఎక్కడెక్కడో వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడ రాజకీయాలు చేస్తుంటారని, ఇక్కడ నీళ్లు లేకపోవడంతోనే కదా హైలెవల్ కెనాల్ గురించి పోరాటాలు చేసిందన్నారు. ఆ సమావేశంలో మీ పక్కనే కూర్చున్న విజయరామిరెడ్డి కూడా వ్యాపార కుటుంబమేనన్నారు.అప్పట్లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా హైలెవల్ కెనాల్ ప్రాజెక్ట్ ప్రతిపాదించడం జరిగిందని, అనంతరం మెనిఫెస్టోలో కూడా దీనిని పొందుపరిచారని, ఈ సమయంలో మంత్రిగా ఉన్నందుకు మీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారే తప్పా హైలెవల్ కెనాల్ సాధనలో మీ పాత్ర ఏ మాత్రం లేదన్న విషయం అందరికి తెలుసునన్నారు.

హైలెవల్ కెనాల్ నిర్మాణాన్ని ప్రారంభించి 19 ఏళ్లు అయినా 13 ఏళ్లు ఆనం రామనారాయణరెడ్డే ఇన్ చార్జిగా ఉన్నారు కదా పొంగూరు, చాబోలు రిజర్వాయర్లు ముందు కట్టాలా అన్నది కాదు ప్రశ్న ముందు భూసేకరణ పనులు పూర్తి చేసిన తరువాతే కదా చేయాలి, భూసేకరణ అనంతరం పనులు చేస్తారు, అది కూడా తెలియకుండా, తెలుసుకోకుండా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు.

తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో భూసేకరణకు సంబంధించి కాంట్రాక్టర్, అప్పటి కలెక్టర్ హరినారాయణ ద్వారా మాట్లాడి భూసేకరణకు సంబంధించిన ఫైళ్లు క్లియర్ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, అయితే ఎన్నికలు సమీపించడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు.ఈ ప్రాంతానికినీళ్లు తెచ్చేది నేనే ఇచ్చేది నేనే అంటున్నారు అంటున్న ఆనం ఒక్కసారి చరిత్ర చూడాలని, వెంకటగిరిలో రిజర్వాయర్ నిర్మాణానికి మీకు కమిషన్ సెట్ కాలేదని ఆ పనులు నిలిపివేశారని, పోలిసులు వద్ద కూడాకమిషన్ తీసుకున్న చరిత్ర మీదని ప్రజలు అంటున్నారని, సోమశిల స్పిల్ వే నిర్మాణానికి ఇప్పటికే కాంట్రాక్టర్లు మారారే కానీ అతి ముఖ్యమైన ఆ పని మాత్రం చేయలేదన్నారు.

అభివృద్ధి చేయమని గెలిపిస్తే అవినీతి చేసుకుంటూ పోతున్న మీరు మా కుటుంబం గురించి మాట్లాడుతున్నారని, రెండేళ్లలో మీరు ఏం చేశారని, ఇప్పటికి ఏ ఒక్క అభివృద్ధి పనులు అడుగు ముందుకు సాగలేదన్నారు, మా తండ్రి రాజమోహన్ రెడ్డి ఎంపీగా రెండుసార్లు రాజీనామా చేశారని, వైస్సార్ కుటుంబం వెనుక మేకపాటి కుటుంబం ఉంటుందన్న విషయం రెండు తెలుగు రాష్ట్రాల్లో అందరికి తెలుసునన్నారు. మేము సంపాదించిన ప్రతి రూపాయిలో 15 పైసలు ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామన్నారు. మీ మీద కేసులు లేవంటేమీ గొప్పతనం కాదు, రెండేళ్లకో సారి పార్టీ మారే మీమీద ఎందుకుంటాయని, ఒకే పార్టీలో కొనసాగేమా మీద ఉంటాయని, మేము ధైర్యంగా వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఇప్పుడు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వచ్చే దమ్ముందా అని సవాల్ చేశారు. నా మీద కేసు ఉందని మీరు చెప్పారు, అయితే ధైర్యం నిలబడ్డానని అన్నారు.

ఆనం అంటే దోపిడి, అనం అంటే అవినీతి అనే స్థాయిలో మీ పాలన సాగిస్తున్నారని, రెండేళ్లలో పాలన సమయం ఉంది ప్రజాక్షేత్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలే కానీ మా మీద బురద చల్లితే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు కాదని, ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

# దళితులు అందరూ ఐక్యతగా ఉండాలి

- రాష్ట్ర అధ్యక్షుడు సూర్య వరప్రసాద్ రావు

**నరసాపురం ఆగష్టు 09 జనసముద్రం ప్రతినిధి**

ఇటు కూటమి ప్రభుత్వంలో కానీ అటు కేంద్ర ప్రభుత్వం లో కానీ దళిత క్రైస్తవులను ఎంత హీనంగా చూస్తున్నారనే విషయాన్ని ఈరోజు దళిత క్రైస్తవులు అందరు గ్రహిస్తా ఉన్నారు. అలాగే దళితులకు కూడా దళితు క్రైస్తవునికి దళితులకు జరిగా ఇచ్చే వాద ఎస్సీ హోదా కల్పించాలని ప్రధాన డిమాండ్ అలాగే ఈరోజునే దళిత విద్యార్థుల పైన దళిత మహిళలు పైన అనేక ఆకృత్యాలు జరుగుతున్న ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నమ్మకు నీరుతున్నట్టు వ్యవహరిస్తా ఉన్నాయి ఇటు ప్రభుత్వ అధికారులు కానీ అలాగే ఉద్యోగస్తులు గాని అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ దళితుల అభివృద్ధిని కాల రాస్తావున్నారు భవిష్యత్తు కాలంలో రాష్ట్ర



వ్యాప్తంగా ఉద్యమించి అన్ని జిల్లా మండలాల్లో గ్రామస్థాయిలో దళిత క్రైస్తవులను సంఘటనలు చేసి 1997 ఆగస్టు 11న స్వర్గీయ పీవీ రావు హైదరాబాద్ ట్యాంక్ బండ్లను ఏ విధమైన ఉద్యమైతే చేశారు అదేవిధంగా జాతీయ అధ్యక్షులు పండుగ అశోక్ కుమార్ నాయకత్వంలో మరో ఉద్యమానికి నాంది పలికే విధంగా పివి రావు మాల మహానాడు పనిచేస్తుంది ఈ సందర్భంగా చామకూరు పాలెం అంబేద్కర్ నగర్ నందు కమిటీ ప్రారంభించడం జరిగింది. చామకూరుపాలెం అధ్యక్షులు గుంపుల ప్రభుదాస్. ఉపాధ్యక్షులు గుంపుల సహదేవుడు



సెక్రటరీ నల్లి కృష్ణంరాజు ట్రెజరర్ గుంపులు సునీల్ జాయింట్ సెక్రటరీ నల్లి తంబి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పివి రావు మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపూ సూర్య సూరి వరప్రసాద రావు, పివి రావు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పితాని పుష్పరాజ్. పివి రావు మాల మహానాడు పాలకొల్లు మండల అధ్యక్షులు వణుకు దైవ కృప పివి రావు మాల మహానాడు మొగల్తూరు మండల అధ్యక్షులు ఇంజెటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా వింజమూరి శేఖర్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 11: డిండి**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం నిజాం నగర్ గ్రామానికి చెందిన వింజమూరు శేఖర్ నియామకమైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి,టీపీసీసీ నాయకత్వానికి,ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ మరియు మానకొండూరు ఎమ్మెల్యే డా:కవ్వంపల్లి సత్యనారాయణ మరియు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి ఇంతటి ముఖ్యమైన బాధ్యతను అప్పగించడం, ఎంతో గౌరవంగా,బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా



అంకితభావంతో పనిచేస్తానన్నారు.పార్టీ సిద్ధాంతాలు,భారత రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయం, సమానత్వం,స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలకు కట్టుబడి పనిచేస్తూ,ఎస్సీ వర్గాల హక్కులు,సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ డిపార్ట్మెంట్ను మరింత బలోపేతం చేయడం,పార్టీ కార్యకర్తలను సమన్వయం చేయడం,ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి



తీసుకెళ్లడం,వాటి పరిష్కారం కోసం,ప్రజల తరఫున నిబద్ధతతో పనిచేయడం వింజమూరి శేఖర్ ప్రధాన లక్ష్యం అన్నారు

# పీజీఆర్ఎస్ అర్జీలకు గడువులోగా సంతృప్తికర పరిష్కారం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిశీలించి, సంతృప్తికర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, పింఛన్ల పంపిణీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, హర్ ఘర్ తిరంగా, మొక్కల పెంపకం, ఎన్నికల అంశాలు, సంక్షేమ పథకాల దరఖాస్తులపై సమీక్షించారు. పింఛన్ల పంపిణీపై ప్రజల్లో సానుకూల భావన గతంలో 91 శాతం ఉండగా ప్రస్తుతం 86 శాతానికి తగ్గిందని కలెక్టర్ తెలిపారు. పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది సమర్థంగా పనిచేస్తున్నప్పటికీ పర్యవేక్షణ తగ్గడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సానుకూల భావనను మెరుగుపరచాలని సూచించారు.

**ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలన్నారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా మెగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, అటవీ, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, డ్వామా, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటితో పాటు వాణిజ్య సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, పర్యాటక సంస్థలు తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రముఖ క్రీడాకారులు, చేనేత రంగ ప్రముఖులు, అవార్డు గ్రహీతలతో దేశభక్తి సందేశాల వీడియోలను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని సూచించారు.

ఎన్నికల ప్రక్రియలో అవసరమైన ధ్రువపత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి, లోపాలున్న దరఖాస్తులను సరిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. 'తల్లికి వందనం' పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, ఐగాట్ కర్మయోగి శిక్షణా కార్యక్రమాలను అధికారులు, సిబ్బంది పూర్తి చేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామంజనమ్మ, డీఆర్డీఏ పీడీ శోభన్బాబు, డీపీఓ సుశీలాదేవి, డ్వామా పీడీ మద్దిలేటి, ఆర్అండ్బీ ఎస్ఈ రాజానాయక్, జీఎస్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ జగదీష్

## కొండలమ్మను దర్శించుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు గురుమూర్తి...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.11.**

మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తితో పాటు ఉమ్మడి కష్ణాజిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు మంగళవారం దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు వారిని శేష వస్త్రములతో సత్కరించి, శ్రీ అమ్మవారి చిత్రపటాలతో పాటు లడ్డూ ప్రసాదములను అందజేశారు.

## ఎమ్మెల్యే వెనిగెండ్ల హామీ మేరకు సీసీ రోడ్డు నిర్మాణం...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.11.**

మండలంలోని కూరాడ లాకువ దిగువన శ్రీ గంగానమ్మ గుడి దారిని సీసీ రోడ్డుగా నిర్మాణం చేశారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన హామీ మేరకు కూరాడ గ్రామ టీడీపీ అధ్యక్షులు కళ్యాణపు నవాబు ఆధ్వర్యంలో 32మీటర్ల మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో నిర్మించిన ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పూర్తి చేశారు.

## శాకంబరీ అలంకారంలో పోలేరమ్మ అమ్మవారు

మనుబోలు మండలం కోదండరామాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారు మంగళవారం శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృతాలతో, పసుపు, కుంకుమలతో పాటు సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ అర్చన, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీనివాసులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరీ అలంకారాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు భక్తులు సహకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కాసులు ప్రసాద్--సుప్రజ దంపతులు వ్యవహరించారు.శాకంబరీ అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చిన్నారులలో గణిత నైపుణ్యాల పెంపునకు కృషి చేయాలి: ఏఎంఓ సుధీర్ బాబు

**అంగన్వాడీ వర్కర్లకు జ్ఞాన జ్యోతి-2 శిక్షణ**

మనుబోలు బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి-2 శిక్షణ కేంద్రాన్ని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీ వర్కర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా చిన్నారుల్లో అక్షరాస్యత, గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు జ్ఞాన జ్యోతి-2 శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సుధీర్ బాబు తెలిపారు.నూతన విద్యా విధానం-2020లో భాగంగా మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోషణ, రక్షణతో పాటు విద్యా సంబంధిత అంశాలపై తగిన అవగాహన కల్పించి, వారిని ప్రాథమిక పాఠశాల విద్యకు సిద్ధం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. చిన్నారుల ప్రాథమిక దశలోనే విద్యాభ్యాసానికి బలమైన పునాది వేయడం ద్వారా వారి భవిష్యత్ విద్యాభివృద్ధికి దోహదపడాలని సూచించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ వర్కర్లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, చిన్నారుల విద్యా వికాసానికి బాటలు వేయాలని కోరారు. తద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోర్స్ మానిటరింగ్ ఆఫీసర్ హజరత్, రిసోర్స్ పర్సన్స్ రామకృష్ణ, హరేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఆదినారాయణమ్మ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.